# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

9th - HAPPY - ANNIVERSARY

సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 సంచిక : 345 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 26 ఆగస్టు 2024 వెల : 5/-రూ॥

VOLUME :10 ISSUE : 345 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 26 AUGUST 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# టీ-టీడీపీ కమిటీలన్నీ రద్దు..

## సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం

- హైదరాబాదులో టీ-టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం
- తెలంగాణలో పార్టీ బలోపేతంపై చర్చ
- సభ్యత్వాల నమోదు పెంచాలని సూచన
- స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ పోటీపై నేతలకు దిశానిర్దేశం
- చంద్రబాబును కలిసిన బాబూమోహన్



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నేడు హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో తెలంగాణ టీడీపీ నేతలతో సమావేశం అయ్యారు. తెలంగాణలో పార్టీ పరిస్థితిపై చర్చించారు. పార్టీ బలోపేతం దిశగా తీసుకోవాల్సిన చర్యలపై నేతలతో మాట్లాడారు. పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణలో పార్టీ సభ్యత్వాల సంఖ్యను పెంచడంపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీపై నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కాగా, తెలంగాణ టీడీపీలోని అన్ని కమిటీలను చంద్రబాబు రద్దు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో కొత్త కమిటీలను నియమిస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో సభ్యత్వాల నమోదుకు కార్యకర్తలు ఉత్సాహం చూపించాలని పిలుపునిచ్చారు. టీడీపీలో యువతను ప్రోత్సహిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. యువరక్తంతో పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి హైదరాబాద్ వస్తానని, అందరి అభిప్రాయాలు తీసుకుంటానని తెలిపారు. కష్టపడినవారికే పార్టీలో ప్రాధాన్యత అని తేల్చి చెప్పారు. తెలుగుజాతి నెంబర్ వన్ గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని చంద్రబాబు వెల్లడించారు. అటు, మాజీ ఎమ్మెల్యే, సినీ నటుడు బాబూమోహన్ నేడు హైదరాబాదులో చంద్రబాబును కలిశారు. త్వరలోనే బాబూమోహన్ టీడీపీలోకి వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## మహిళలపై నేరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించేలా చట్టాలు బలోపేతం చేస్తున్నాం

- కోల్‌కతా హత్యాచారం ఘటన నేపథ్యంలో... మహిళలపై నేరాలకు పాల్పడేవారికి ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్
- మహారాష్ట్రలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మోదీ
- స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీకి రూ.5000 కోట్ల నిధులు విడుదల



**పెన్ పవర్ డెస్క్:**మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న నేరస్తులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గట్టి హెచ్చరిక చేశారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు వీలుగా చట్టాలను మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన వార్నింగ్ ఇచ్చారు. మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమని అన్నారు. ‘

వివరాలు 2లో..

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన రష్యా వ్యోమగామి సెర్గీ కొరసాకోవ్



**పెన్ పవర్ డెస్క్:**రష్యా వ్యోమగామి సెర్గీ కోరస్కావ్ నేడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. హైదరాబాదులోని పవన్ కల్యాణ్ నివాసానికి వచ్చిన సెర్గీ కొరస్కావ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రష్యా వ్యోమగామికి పుష్పగుచ్ఛం అందించిన పవన్ కల్యాణ్, శాలువా కప్పి సత్కరించారు. కాగా, సెర్గీతో పాటు పవన్ ను

వివరాలు 2లో..

## యెమెన్ సముద్రంలో మునిగిన వలస బోటు.. 13మంది మృతి, 14 మంది గల్లంతు



**పెన్ పవర్ డెస్క్:**యెమెన్‌లో ఘోర పడవ ప్రమాదం జరిగింది. తైజ్ గవర్నరేట్ తీరంలో పడవ మునిగి 13 మంది చనిపో యారు. మరో 14 మంది గల్లంతైన ట్లు ఐక్యరాజ్యసమితి వలస ఏజెన్సీ ఆదివారం (ఆగస్టు 25, 2024) నాడు తెలిపింది. 25 మంది ఇథియో పియన్లు, రెండు యెమెన్ దేశాలకు పడవలో వస్తుండగా.. యెమెన్ లోని బని అల్ హకం సబ్ జిల్లాలోని దుబాబ్

వివరాలు 2లో..

## లోయలో పడ్డ బస్సులు..35 మంది మృతి

**పెన్ పవర్ డెస్క్:**పాకిస్తాన్ లో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో మొత్తం 35 మంది చనిపోయారు. ఆదివారం (ఆగస్టు 25, 2024) నాడు రెండు చోట్ల రెండు బస్సులు లోయ లో పడ్డాయి. ఈ ప్రమాదాల్లో 35మంది మృతిచెందారు. పంజాబ్ ప్రావిన్స్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ మధ్య సరిహద్దుల్లో ఆజాద్ పట్టణంలో సమీపంలో బస్సు లోయ లోపడి 23 మంది మృతిచెందగా.. మరో ఘటనలో బలూచిస్థాన్‌లో బస్సు లోయలో పడి 12 మంది

వివరాలు 2లో..




## ఎన్నికల్లో పోటీపై ప్రశాంత్ కిషోర్ కీలక ప్రకటన



**పెన్ పవర్ డెస్క్:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ కీలక ప్రకటన చేశారు. బీహార్ రాజధాని పాట్నాలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రానున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తన జన్ సూరజ్ పార్టీ పోటీ చేస్తోందని ప్రకటించారు. బీహార్?లోని 243 అసెంబ్లీ స్థానాల్లో జన్ సూరజ్ పార్టీ అభ్యర్థులను బరిలోకి దించుతానని స్పష్టం చేశారు. 40 మంది మహిళలకు టికెట్లు ఇచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయిస్తామన్నారు. నితీష్ కుమార్ సర్కార్ పై మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ చేసిన వ్యాఖ్యలకు ప్రశాంత్ కిశోర్ కౌంటర్ ఇచ్చారు. జీడీపీ అర్థం తెలియని తేజస్వీ యాదవ్ కూడా రాష్ట్ర అభివృద్ధిపై మాట్లాడటం

వివరాలు 2లో..

## మిస్ ఇండియా పోటీదారుల జాబితా చూశాను... దళితులు ఒక్కరూ లేరు




- రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- క్రీడలు, బాలీవుడ్, మీడియాలో దళిత, గిరిజన, ఓబీసీలకు చోటు లేదని వెల్లడి
- రాహుల్ వ్యాఖ్యలను పిల్లవాడి మాటలుగా కొట్టిపారేసిన కేంద్రమంత్రి

**పెన్ పవర్ డెస్క్:**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటిదాకా జరిగిన మిస్ ఇండియా పోటీల జాబితా చూశానని... పోటీదారుల్లో దళితులు, గిరిజనులు, ఓబీసీ వర్గాలకు చెందిన వారు ఒక్కరు కూడా

వివరాలు 2లో..

## హైడ్రా పేరుతో ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు

- రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయన్న రఘునందన్ రావు
- డెంగీ, మలేరియా కేసులు పెరిగిపోతున్నాయని ఆందోళన
- ప్రజలు చనిపోతుంటే కాంగ్రెస్ నేతలకు ఢిల్లీలో ఏం పని? అంటూ ఆగ్రహం




**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో అనేక సమస్యలు ఉంటే, హైడ్రా పేరుతో ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో జరుగుతున్న హైడ్రా మాను అందరూ చూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే ప్రజాసమస్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఓవైపు డెంగీ, మలేరియా కేసులు పెరిగిపోతున్నాయని, కానీ, కాంగ్రెస్ నేతలు ప్రజలను

వివరాలు 2లో..

## నాగార్జున తుమ్మిడి చెరువును ఆక్రమించారు

- మొన్న ఎన్-కన్వెన్షన్ సెంటర్ కూల్చివేత
- నిన్న ఎన్-కన్వెన్షన్ కూల్చివేత ప్రాంతాన్ని పరిశీలించిన నారాయణ
- ఎన్-కన్వెన్షన్ ద్వారా రోజుకు రూ.1 లక్ష ఆదాయం వస్తుందని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**హైదరాబాదులో సినీ నటుడు అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్-కన్వెన్షన్ సెంటర్ ను నిన్న హైడ్రా కూల్చివేసిన సంగతి తెలిసిందే. దీనిపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. నారాయణ ఇవాళ హైదరాబాదులో ఎన్-కన్వెన్షన్ సెంటర్ ను నేలమట్టం చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాగార్జున తుమ్మిడి చెరువును

వివరాలు 2లో..



## రూ.175 కోట్లు కాజేశారు...

### హైదరాబాద్ లో భారీ సైబర్ చౌర్యం!

- షంషీర్ గంజ్ ఎస్ బీఐ బ్రాంచిని లక్ష్యంగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు
- 6 నకిలీ అకౌంట్ల ద్వారా భారీ ఎత్తున లావాదేవీలు
- 2 నెలల కాలంలో రూ.175 కోట్ల అక్రమ లావాదేవీలు
- క్రిప్టో కరెన్సీ, హవాలా మార్గాల్లో డబ్బు విదేశాలకు తరలింపు
- ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు

**పెన్ పవర్ డెస్క్:**సైబర్ కేటుగాళ్లు హైదరాబాద్ లోని ఓ ఎస్ బీఐ బ్రాంచిని లక్ష్యంగా చేసుకుని పంజా విసిరారు. ఏకంగా రూ.175 కోట్లు కాజేశారు. హైదరాబాద్ లోని షంషీర్ గంజ్ ఎస్ బీఐ బ్రాంచిలో రూ.175 కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్టు సైబర్ క్రైమ్ బ్యూరో గుర్తించింది. సైబర్ నేరగాళ్లు 6 నకిలీ అకౌంట్ల ద్వారా ఈ లావాదేవీలు నిర్వహించారు.

వివరాలు 2లో..

## మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు మృతి... మంత్రి గొట్టిపాటి స్పందన

- డేవిడ్ రాజు మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందన్న గొట్టిపాటి
- జడ్పీ చైర్మన్ స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారని వెల్లడి
- డేవిడ్ రాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన వైనం

**పెన్ పవర్ డెస్క్:**ప్రకాశం జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు కన్నుమూశారు. డేవిడ్ రాజు మృతి పట్ల ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సంతాపం తెలియజేశారు. పాలపర్తి డేవిడ్ రాజు హఠాన్మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. డేవిడ్ రాజు జడ్పీ చైర్మన్ స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారని వెల్లడించారు. ఈ విషాద సమయంలో డేవిడ్ రాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నానని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. పాలపర్తి డేవిడ్ రాజు 1999లో టీడీపీ తరఫున ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. వైసీపీ పార్టీ ఏర్పడ్డాక ఆ పార్టీలో చేరారు. తిరిగి 2017లో టీడీపీలో చేరారు.

వివరాలు 2లో..



# సంపాదకీయం

## పంచేంద్రియాల ఎక్సర్‌సైజ్ చాలా ముఖ్యం

స్పర్శ, చూపు, వినికిడి, వాసన, రుచి... పంచేంద్రియాలు అనే ఫైవ్? సెన్సెస్. చిన్న పిల్లల్లో బ్రెయిన్ పవర్ బాగుండాలని ఫైవ్? సెన్సెస్‌కు సంబంధించిన ఎక్సర్‌సైజ్‌లు ప్రత్యేకంగా చేయిస్తుంటారు. పెద్దవాళ్ల మానసిక, శారీరక ఆరోగ్యానికి కూడా ఫైవ్ సెన్సెస్ ఎక్సర్‌సైజ్ చాలా ముఖ్యం అంటున్నారు సైకియాట్రిస్ట్, ఆక్యుపేషనల్ థెరపిస్ట్‌లు.

పిల్లలనే కాదు వయసుతో సంబంధం లేకుండా పెద్దవాళ్లు మానసికంగా ఆరోగ్యంగా, మెరుగ్గా ఉండాలంటే ఈ ఐదు ఇంద్రియాలను తెలివిగా వాడాలన్నది థెరపిస్ట్?లు చెప్తున్నమాట. సెన్సరీ యాక్టివిటీల వల్ల స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. ఇది మెడికల్ ట్రీట్‌మెంట్‌లో ఒక భాగమైంది. ఒకటి రెండు ప్రయోజనాలు కాదు బోలెడన్ని లాభాలు ఉన్నాయి. స్ట్రెస్? మేనేజ్‌మెంట్, యాంగ్జైటీ, మానసికంగా ఎదురయ్యే ఛాలెంజెస్? ఎదుర్కోవడం వంటివి వాటిలో కొన్ని. సెన్సరీ ఎక్సర్?సైజ్?లను వ్యక్తిగత అవసరాలను, ప్రాధాన్యతలను బట్టి ఎవరికి వాళ్లే తయారుచేసుకోవచ్చు. వాటిని రెగ్యులర్?గా ఫాలో అయిన చాలామందిలో మంచి ఫలితాలు కనిపించాయని సైకియాట్రిస్ట్?లు చెప్తున్నారు.

**ఇలా మొదలు...**

స్పర్శ, వాసన, చూపు, రుచి, వినికిడి... వీటి యాక్టివిటీల? మీద దృష్టి పెడితే బుర్రలోకి చొచ్చుకు వచ్చే ఆలోచనలను తప్పించొచ్చు. ఒత్తిడిని తగ్గించొచ్చు. బుద్ధిని మెరుగుపరుచుకోవచ్చు. ఒక్కమాటలో చెప్పాలంటే మల్టి సెన్సరీ ఎంగేజ్?మెంట్? అనేది జీవితం వెనక పరుగులు పెడుతున్న వాళ్లని వర్తమానంలో నిలిచేలా చేస్తుంది. అలా ఉన్నారంటే... జరిగిపోయిన సంగతుల గురించి, జరగాల్సిన వాటి గురించి తెగ ఆలోచించి బుర్ర మీద ఒత్తిడి పెట్టాల్సిన అవసరం రాదు. ప్రశాంతత సొంతం అవుతుంది. మానసికంగా స్పష్టత ఉంటుంది. అటువంటి స్పష్టత, ప్రశాంతత ఇప్పుడున్న స్పీడ్ అండ్? స్ట్రెస్ కాలానికి చాలా అవసరం కదా!

**ఎన్నెన్నో లాభాలు...**

సెన్సరీ యాక్టివిటీల వల్ల బోలెడు లాభాలు ఉన్నాయి. స్ట్రెస్? లెవల్స్ తగ్గిపోయి, మైండ్ ప్రశాంతంగా ఉండటం కంటే కావాల్సింది ఏముంటుంది. మూడ్ బాగాలేదు అనేమాట దరిదాపులకు రాని జీవితం ఎంత బాగుంటుంది! మనసు తేలికగా, ఆహ్లాదకరంగా ఉండటం కంటే గొప్ప ఆస్తి ఏముంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే మొత్తంగా హెచ్చుతగ్గులు లేకుండా భావోద్వేగాలు కంట్రోల్?లో ఉంటాయి. మానసికంగానే కాకుండా శారీరకంగా పడే టెన్షన్?ల నుంచి కూడా ఉపశమనం కలుగుతుంది. స్పష్టత, ఏకాగ్రతలు మెరుగుపడతాయి. ఉదాహరణకి కలరింగ్ బుక్స్‌లో రంగులు నింపి చూడండి బుర్ర మీద దాడి చేసే ఆలోచనలు తగ్గిపోవడం మీకే తెలుస్తుంది.

**ఇబ్బందుల నుంచి బయటపడొచ్చు**

అయితే ఈ సెన్సరీ యాక్టివిటీల వల్ల కొన్ని తెలియని ఇబ్బందులు ఉంటాయి. అయితే ఆ ఇబ్బందుల గురించి అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కాకపోతే వాటి గురించి అవగాహన ఉండాలి. అప్పుడు ఇబ్బందులు దరిచేరకుండా చేసుకోవచ్చు. అవేంటంటే... ఎక్కువగా ఉత్తేజం కావడం. కొన్ని రకాల సెన్సరీ యాక్టివిటీల వల్ల ఎక్కువ భారంగా అనిపించడం. వీటినుంచి బయటపడేందుకు ఉత్తేజపరిచే యాక్టివిటీలకు బదులు ఓదార్పునిచ్చే యాక్టివిటీలు చేయాలి.

కొన్ని సందర్భాల్లో కొన్ని మెటీరియల్స్? అందుబాటులో ఉండవు. అది కూడా సమస్యగానే ఉంటుంది. అలాగని చేసేపనిని ఆపేయొద్దు. ఇలాంటి పరిస్థితి ఎదురైనప్పుడు దగ్గరలో ఉన్న సింపుల్? ఐటమ్స్?తో సెన్సరీ యాక్టివిటీలు? చేయొచ్చు. మరో పెద్ద అడ్డంకి పరధ్యానం. చేస్తున్న పని మీద కాకుండా ఇతర విషయాలపైకి మనసు మళ్లడం. వేరువేరు ఆలోచనలు రావడం.

అలాగే ఒక రోజు చేసి మరో రోజు ఆపేయడం వల్ల సెన్సరీ యాక్టివిటీల వల్ల కలిగే ప్రయోజనాలు అందవు. మానసిక, శారీరక ఆరోగ్యానికి మేలు చేసే చాలారకాల పను?ల్లో స్థిరంగా, నిలకడగా పనిచేసుకుంటూ వెళ్లడం చాలా ముఖ్యం. సెన్సరీ యాక్టివిటీలు చేసేందుకు స్పెషల్‌గా ఒక టైం పెట్టుకోవాలి. అలా చేయగలిగినప్పుడు అనవసరపు ఒత్తిడులు, కోపాలు, ఉద్వేగాల బారిన పడకుండా సాఫీగా జీవితాన్ని గడిపేయొచ్చు.

**జీవితంపై మార్పు**

సెన్సరీ యాక్టివిటీల వల్ల ఒత్తిడిని మేనేజ్? చేసే సామర్థ్యం పెరుగుతుంది. నేలమీద నిల్చొని ఆలోచించేందుకు, వర్తమానంలో జీవించేందుకు ఈ యాక్టివిటీలు చాలా సాయం చేస్తాయి. అలాగే క్రియేటివిటీ మెరుగుపడుతుంది. దాంతో రొటీన్?లో పడి కొట్టుకుపోకుండా జీవితంలో సరదాలను నింపుకోవచ్చు. సృజనాత్మకత, తర్కజ్ఞానం వంటివి పెరుగుతాయి.

**సెన్సరీ యాక్టివిటీల కోసం..**

ఫన్ లెర్నింగ్ టాయ్స్, పజిల్ బుక్స్, కలరింగ్ బుక్స్
యాక్టివిటీ స్ట్రెస్ బాల్స్ వంటి టెక్చర్డ్ ఆబ్జెక్ట్స్
లావా ల్యాంప్ లేదా వైబ్రెంట్ రంగులతో ఆర్ట్
ఎసెన్షియల్ ఆయిల్స్ లేదా సెంటెడ్ క్యాండిల్స్?తో అరోమాథెరపీ
బేకింగ్, పెట్ థెరపీ, ఆర్ట్ థెరపీ, మ్యూజిక్ థెరపీ, గార్డెనింగ్?, మసాజ్... వంటివి.

# యెమెన్ సముద్రంలో మునిగిన వలస బోటు.. 13మంది మృతి, 14 మంది గల్లంతు

- మొదటి పేజీ తరువాయి

జిల్లా సమీపంలో మునిగిపోయిందని వెల్లడించింది. మృతుల్లో 11మంది పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు.పడవ కెప్టెన్, అతని సహాయకుడితో సహా గల్లంతయిన వారికోసం సహాయక చర్యలు చేపట్టినట్లు ఐక్యరాజ్యసమితి వలసఏజెన్సీ తెలిపింది. ఓడ బోల్తా పడటానికి కార ణాలు ఇంకా తెలియరాలేదని IOM తెలిపింది. యెమెన్ లో ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయి. ఈ ప్రమాదం మొదటిది కాదు.. జూన్ , జూలైలో కూడా ఓడలు మునిగిపోవడం జరిగింది.. నెల రోజుల తర్వాత మంగళవారం నాటి ఈ ప్రమాదం చోటుచేసుకుం దన్నారు. ప్రతి సంవత్సరం పదివేల మంది శరణార్థులు, వలసదారులు ఆఫ్రికా నుండి యెమెన్ కు వస్తుంటారు. సంఘర్షణలు, ప్రకృతి వైపరీత్యాలు లేదా పేద ఆర్థిక అవకాశాల నుంచి తప్పించుకోవడానికి, చమురు అధికంగా ఉండే గల్ఫ్ కు చేరుకోవడానికి ఎర్ర సముద్రం మీదుగా ప్రయాణిస్తుంటారు. 2023లో యెమెన్‌లో 97,200 కంటే ఎక్కువ మంది రాకపోకలను కొనసాగించినట్లు IOM తెలిపింది. ఈక్రమంలో తరుచుగా పడవ ప్రమాదాలు చోటు చేసుకుంటాయని IOM వెల్లడించింది.

# రూ.175 కోట్లు కాజేశారు...

## హైదరాబాద్ లో భారీ సైబర్ చౌర్యం!

- మొదటి పేజీ తరువాయి

కేవలం రెండు నెలల వ్యవధిలో ఈ ఖాతాల ద్వారా భారీ ఎత్తున లావాదేవీలు నిర్వహించారు. కాగా, సైబర్ నేరగాళ్లకు సహకరించిన అహ్మద్ షాహిబ్, బిన్ అహ్మద్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇద్దరు యువకులు నకిలీ అకౌంట్ల ద్వారా దుబాయ్ కు నగదు బదిలీ చేసినట్టు గుర్తించారు. క్రిప్టో కరెన్సీ రూపంలో, హవాలా మార్గాల్లో డబ్బును విదేశాలకు తరలించారు. కొంత నగదు డ్రా చేసి మరో అకౌంట్ లో డిపాజిట్ చేశారు. నిందితులు లావాదేవీలు నిర్వహించిన 6 ఖాతాలకు 600 కంపెనీలతో లింకులు ఉన్నట్టు విచారణలో తేలింది. దీనిపై సైబర్ క్రైమ్ విభాగం మరింత లోతుగా దర్యాప్తు చేస్తోంది.

# మహిళలపై నేరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించేలా చట్టాలు బలోపేతం చేస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి

'మహిళల భద్రత చాలా ముఖ్యం. మహిళలపై జరిగే నేరాలు క్షమించరానివి. ఈ విషయాన్ని నేను మరోసారి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు చెబుతాను. దోషులు ఎవరైనా సరే వారిని విడిచిపెట్టొద్దు" అని అన్నారు.

కోల్‌కతాలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం ఘటనతో పాటు కొన్ని వారాల దేశవ్యాప్తంగా మహిళలపై వెలుగుచూస్తున్న నేరాలపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలోని జల్‌గావ్‌లో జరిగిన 'లాఖ్‌పతీ దీదీస్ సమ్మేళన్' కార్యక్రమంలో పాల్గొని మోదీ ప్రసంగించారు. ఏడాదికి లక్ష రూపాయలకు పైగా ఆదాయం ఆర్జిస్తున్న 'లాఖ్‌పతి దీదీస్'తో (స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు) మోదీ ముచ్చటించారు. తన మూడవ దఫా ప్రభుత్వంలో కొత్తగా 11 లక్షల మంది లాఖ్‌పతి దీదీలుగా మారారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్వయంసహాయక

సంఘాలకు రుణ పంపిణీ కోసం రూ. 5,000 కోట్ల బ్యాంకు నిధులను విడుదల చేశారు. ఈ భారీ మొత్తం 2.35 లక్షల స్వయం సహాయక సంఘాలకు చెందిన 25.8 లక్షల మంది సభ్యులకు పంపిణీ చేయనున్నారు.

కాగా ఏడాదికి రూ.లక్షకు పైగా ఆదాయం పొందుతున్న మరో 3 కోట్ల మంది 'లాఖ్‌పతి దీదీ'లను తయారు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

'లాఖ్‌పతీ దీదీస్ సమ్మేళన్' కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, తదితరులు పాల్గొన్నారు.

# మిస్ ఇండియా పోటీదారుల జాబితా చూశాను... దళితులు ఒక్కరూ లేరు

- మొదటి పేజీ తరువాయి


లేరని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో నిర్వహించిన సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్ కార్యక్రమంలో 'కుల గణన' అంశాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మిస్ ఇండియా పోటీల్లో దళిత, గిరిజన, ఇతర వెనుకబడిన వర్గాల ప్రాతినిధ్యం లోపించిందని తెలిపారు. రిజర్వేషన్ల గురించి ఎల్లప్పుడూ మాట్లాడుతుంటారు కానీ, వారికి ఎప్పుడూ అవకాశం ఇవ్వరని విమర్శించారు. క్రికెట్, బాలీవుడ్ గురించి మాట్లాడతారు... ఇలాంటి అంశాలపై స్పందించరు... మీడియాలోని టాప్ యాంకర్లలోనూ దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల వారు లేరు అని వ్యాఖ్యానించారు. వివిధ సంస్థల్లో ఆయా కులాల ప్రాతినిధ్యం గురించిన డేటాను పరిశీలించాల్సి ఉందని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు.

అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. రాహుల్ వ్యాఖ్యలను పిల్లవాడి మాటలుగా కొట్టిపారేశారు. తెలిసీ తెలియని మనస్తత్వం కలిగిన పిల్లవాడిగా రాహుల్ ను అభివర్ణించారు.

"అతడు (రాహుల్) మిస్ ఇండియా పోటీల్లో, క్రీడల్లో, బాలీవుడ్ లో రిజర్వేషన్లు కావాలంటున్నాడు. అతడంటే పిల్ల మనస్తత్వం కలిగినవాడు కాబట్టి మాట్లాడతాడు... కానీ, అతడ్ని సమర్థించే వాళ్లు కూడా అందుకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. పిల్ల చేష్టలతో నవ్వించడం వినోదానికి బాగానే ఉంటుంది. కానీ మీ విభజన ఎత్తుగడల కోసం వెనుకబడిన వర్గాలతో తమాషా చేయకండి. ఇలాంటి పోకడలకు దూరంగా ఉంటే మంచిది" అని కిరణ్ రిజిజు హితవు పలికారు.

రాహుల్ గారూ... మీరు ఒక్క విషయం గమనించాలి... మిస్ ఇండియా పోటీదారులను ప్రభుత్వం ఎంపిక చేయదు, ఒలింపిక్స్ కోసం అథ్లెట్లను సెలెక్ట్ చేసేది ప్రభుత్వం కాదు, సినిమాల కోసం నటీనటులను ఎంపిక చేయడం ప్రభుత్వం పని కాదు అని వ్యాఖ్యానించారు.

# దొంగతనానికి వచ్చి..ఫాస్ట్‌ఫుడ్ డబ్బా కిందపడి చనిపోయాడు..




అనుదొక్కటి.. అయింది ఒక్కటి.. అంటే ఇదే కావొచ్చు.. దోచుకెల్దామని వచ్చిన దొంగ ఏకంగా ప్రాణాలే పోగొట్టుకున్నాడు.. దొంగతనానికి వచ్చి ప్రమాదవశాత్తు ఫాస్ట్ ఫుడ్ డబ్బా మీదపడి అక్కడికక్కడే మృతిచెందాడు. మధురానగర్ పీఎస్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడలో జరిగింది. వివరాల్లోకి వెళితే...హైదరాబాద్ లోని మధురానగర్ పీఎస్ పరిధిలో శనివారం ఆగస్టు24, 2024 అర్థరాత్రి చోరీకోసం వచ్చిన దొంగ ప్రాణాలు కోల్పోయాడు. ఎల్లారెడ్డిగూడ లోని ఆగ్రా స్వీట్ హౌజ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి దొంగతనానికి ప్రయత్నించి.. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ డబ్బా మీదపడి చనిపోయాడు. ఇదంతా సీసీ టీవీ కెమెరాల్లో రికార్డయింది. డబ్బాను లాగడంతో అది మీద పడి మృతిచెందినట్లు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. చనిపోయిన వ్యక్తిని ఇంకా గుర్తించాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసిన రష్యా వ్యోమగామి సెర్గీ కొరస్కావ్

- మొదటి పేజీ తరువాయి

కలిసిన వారిలో స్పేస్ కిడ్జ్ ఇండియా వ్యవస్థాపకురాలు, సీఈవో డాక్టర్ కేశన్, సీఓఓ యజ్ఞసాయి, సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

# ఎన్నికల్లో పోటీపై ప్రశాంత్ కిషోర్ కీలక ప్రకటన

- మొదటి పేజీ తరువాయి

హాస్యాస్పదంగా ఉందని సెటైర్ వేశారు. గత పదిహేను ఏళ్లుగా బీహార్ లో వాళ్లే అధికారంలో ఉన్నారని మరీ అప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. కాగా, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్తగా పేరుగాంచిన ప్రశాంత్ కిషోర్.. ఐ ప్యాక్ సంస్థ ద్వారా పలువురికి ఎలక్షన్ స్ట్రాటజిస్ట్ గా పని చేసిన విషయం తెలిసిందే. ఇకపై ఎన్నికల వ్యూహకర్తగా పని చేయనని ప్రకటించిన ప్రశాంత్ కిషోర్.. ప్రత్యక్ష రాజకీయాల్లో ఎంట్రీ ఇచ్చారు. జన్ సూరజ్ పేరిట కొత్త పార్టీ స్థాపించారు. ప్రస్తుతం జన్ సూరజ్ పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టిన ప్రశాంత్ కిషోర్.. నెక్స్ట్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగడానికి వ్యూహాలు రచిస్తున్నారు.

# మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు మృతి... మంత్రి గొట్టిపాటి స్పందన

- మొదటి పేజీ తరువాయి

2019 ఎన్నికల్లో చంద్రబాబు టికెట్ ఇవ్వకపోవడంతో డేవిడ్ రాజు మళ్లీ వైసీపీలో చేరారు. వైసీపీలో తగిన ప్రాధాన్యం దక్కకపోవడంతో ఆయన పలుమార్లు చంద్రబాబును కలిసినప్పటికీ మళ్లీ టీడీపీలోకి రాలేకపోయారు.

# నాగార్జున తుమ్మిడి చెరువును ఆక్రమించారు

- మొదటి పేజీ తరువాయి

ఆక్రమించారని ఆరోపించారు. ఎన్-కన్వెన్షన్ సెంటర్ ద్వారా రోజుకు రూ.1 లక్ష ఆదాయం వస్తుందని తెలిపారు. మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి చెరువులో కాలేజీలు కట్టారని నారాయణ ఆరోపించారు. చాలామంది చెరువులు, నాలాలు కబ్జా చేసి ఇళ్లు కట్టుకున్నారని తెలిపారు.

అక్రమ నిర్మాణాల తొలగింపుపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఇది ఆరంభ శూరత్వంలా మిగిలిపోకూడదని, ఎవరు కబ్జా చేసినా కూలగొట్టాలని నారాయణ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన వారిపైనా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# లోయలో పడ్డ బస్సులు.. 35 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

మృతి చెందారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. పంజాబ్ ప్రావిన్స్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ మధ్య సరిహద్దులోని ఆజాద్ పట్టాన్ పట్టణం సమీపంలో బస్సు లోయలో పడిపోవడంతో 23 మంది మరణించినట్లు అధికా రులు తెలిపారు.. ప్రమాదవశాత్తు లోయపోడగా..23మంది ప్రాణాలుకోల్పోయారు. ఇప్పటివరకు 23మృతదేహాలనుస్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో మరికొంత మందికి తీవ్రగాయాలు కాగా... చికిత్స కోసం సమీప ఆస్పత్రులకు తరలించారు. మరో దుర్ఘటనలో బలూచిస్తాన్‌లోని మక్రాన్ కోస్టల్ హైవేపై పాకిస్థాన్ పౌరులు ఇరాన్ లోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే ప్రమాద కర మైన రహదారిలో పోలీసులనుంచి తప్పించుకుని ఇరాన్ లోకి ప్రవేశించేక్రమంలో డ్రైవర్ అతి వేగంతో నడపడం..బస్సులోయలో పడింది. ఈ ప్రమాదం లో బస్సులో ప్రయాణిస్తున్న 12 మంది మృతిచెందినట్లు పోలీసు అధికారులు చెప్పారు.

# హైడ్రా పేరుతో ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

వదిలేసి ఢిల్లీలో తిరుగుతున్నారని మండిపడ్డారు. ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే, కాంగ్రెస్ నేతలకు ఢిల్లీలో ఏం పని? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెంటనే రాష్ట్రంలోని ఆసుపత్రులను సందర్శించి పరిస్థితిని సమీక్షించాలని అన్నారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్రం నిధులు ఆగిపోతాయని వెల్లడించారు.

# 'అది ఎవరూ నమ్మకండి'.. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హీరో నాగార్జున ట్వీట్

హైదరాబాద్ మాదాపూర్?లోని హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్?ను హైడ్రా అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే. తుమ్మిడి కుంట పరిధిలో మూడున్నర ఎకరాల భూమి ఆక్రమించి నిర్మించారన్న ఫిర్యాదుల మేరకు హైడ్రా అధికారులు ఎన్ కన్వెన్షన్?ను నేలమట్టం చేశారు. ఈ క్రమంలో ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై ఎక్స్ (ట్విట్వర్) వేదికగా హీరో నాగార్జున మరోసారి స్పందించారు. ఈ సందర్భంగా అభిమానులు, శ్రేయోభిలాషలకు కీలక విజ్ఞప్తి చేశారు నాగ్. "ప్రియమైన అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ.. %చీ% -కన్వెన్షన్?కి సంబంధించి వస్తున్న వార్తల్లో వాస్తవాల కంటే, ఊహాగానాలు ఎక్కువ వినిపిస్తున్నాయి. కన్వెన్షన్ నిర్మించబడిన భూమి పట్టా డాక్యుమెంటెడ్ భూమి. ఒక్క సెంట్ భూమి కూడా ఆక్రమించింది కాదు. తుమ్మిడికుంట చెరువు ఆక్రమణకు గురి కాలేదని స్పెషల్ కోర్టు, ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్) యాక్ట్, 24-02-2014న ఒక ఆర్డర్ %ూతీ% 3943/2011 ద్వారా జడ్జిమెంట్ ఇవ్వటం జరిగింది. ప్రస్తుతం, నిర్మాణం చట్టబద్ధతపై నిర్ణయాధికారం కోసం గౌరవ హైకోర్టుని ఆశ్రయించటం జరిగింది. న్యాయస్థానం తీర్పుకి నేను కట్టుబడి ఉంటాను. అప్పటి వరకు, ఊహాగానాలు, ఎలాంటి పుకార్లు, అవాస్తవాలు నమ్మవద్దని నేను మిమ్మల్ని సవినయంగా అభ్యర్థిస్తున్నాను" అని నాగార్జున విజ్ఞప్తి చేశారు.

కాగా, తుమ్మిడి కుంట చెరువు పరిసరాల్లో మొత్తం 10 ఎకరాల విస్తీరణంలో హీరో నాగార్జున ఎన్ కన్వెన్షన్?ను నిర్మించారు. ఈ ఎన్ కన్వెన్షన్ సెలబెట్రీల పెళ్లిళ్లు, ఫంక్షన్లు, ఇతర సినిమా ఈవెంట్లకు కేరాఫ్ అడ్రస్.. ఇక్కడి వరకు బాగానే ఉన్న ఈ ఎన్ కన్వెన్షన్ నిర్మాణంపై మొదటి నుండి వివాదస్పదమే. 26 ఎకరాల్లో ఉన్న తుమ్మిడి కుంటలో మూడున్నర ఎకరాలు ఆక్రమించి నాగార్జున ఈ



ఎన్ కన్వెన్షన్ నిర్మించారనేది ప్రధాన ఆరోపణ. దీనిపై కోర్టులో కేసు సైతం నడుస్తోంది. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రా.. ఎన్ కన్వెన్షన్ నిర్మాణంపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి.. ఆగస్ట్ 24వ తేదీన ఎన్ కన్వెన్షన్?ను కూల్చివేసింది. హైడ్రా ఎన్ కన్వెన్షన్ ను నేల మట్టం చేయడాన్ని సవాల్ చేస్తూ హీరో నాగార్జున తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. దీంతో కోర్టులో ఎలాంటి తీర్పు వస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# కొత్త రైల్వే ట్రాక్ నిర్మాణం.. వాళ్ల ఇండ్లను ముంచెత్తింది



కొత్త రైల్వే లైను నిర్మాణం వారి ఇండ్లను ముంచెత్తింది. కొత్త రైల్వే లైను వస్తుందని సౌకర్యంగా ఉంటుందని ఆ ప్రాంతవాసులు మురిసిపోయారు. ఇంతలోనే ఇండ్లలో కి నీరు రావడంతో బెంబేలెత్తిపోయారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఇండ్లలోకి వర్షపు నీరు చేరి.. స్థానికులు తీవ్ర ఇబ్బందులుపడుతున్న పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే..
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాల్ టెక్స్ ఏరియాలో మూడో రైల్వే లైన్ కోసం నిర్మాణ పనులు చేపట్టారు అధికారులు. 3వ ట్రాక్ నిర్మాణ పనుల్లో భాగంగా తవ్వకాలు చేపట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిలిచిన వరదనీరు కాల్ టెక్స్ ఏరియాలోని రైల్వే కార్టర్స్ , స్థానికంగా ఉన్న ఇళ్లలోకి చేరింది. దీంతో ప్రతి ఇంటిలో మోకాళ్లోతు నీళ్ళు నిలిచాయి. ఇండ్లలో ఉన్న సామాగ్రి అంతా తడిసి ముద్దయింది.
ఈ ఘటనతో స్థానికులు, రైల్వే క్వార్టర్స్ లో ఉన్నవారంతా షాక్ గురయ్యారు. ఇళ్లలోని సామగ్రి తడవడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే తమ సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# లారీ బీభత్సం..తల్లీకూతురు మృతి.. తండ్రీబిడ్డకు తీవ్రగాయాలు

రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. అదుపుతప్పిన లారీ బీభత్సం



సృష్టించింది. ఒక ఆటోను రెండు బైకులను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తల్లీకూతురు అక్కడికక్కడే మృతిచెందగా.. తండ్రీ, మరో కూతురు తీవ్రగాయాలతో ఆస్పత్రి పాలయ్యారు.రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ జాతీయ రహదారిపై ఆదివారం (ఆగస్టు 25,2024) ఈ ప్రమాదం జరిగింది. షాద్ నగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ.. అదుపుతప్పి రెండు బైకులను, ఒక ఆటోను ఢీకొట్టింది.దీంతో బైకుపై వెళ్తున్న తల్లీకూతురు స్పాట్ లోనే చనిపోయారు. అదే బైక్ పై వెళ్తున్న తండ్రీ, మరో కూతురు తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఇదే లారీ కొత్తూరు వద్ద మరో బైకును ఢీకొట్టగా బైకుపై వెళ్తున్న వారికి గాయాలయ్యాయి. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నందునే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది.

# చేతిలో కాఫీ కప్పు, సిగరెట్టుతో దర్శన్... జైల్లో నటుడికి రాజభోగాలు!

**అభిమానిని హత్య చేసిన కేసులో దర్శన్ అరెస్ట్**


**రిమాండ్ విధించిన కోర్టు**

**పరప్పన అగ్రహార సెంట్రల్ జైల్లో ఉన్న దర్శన్, తదితరులు**



తన అభిమాని రేణుకాస్వామిని హత్య చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కన్నడ స్టార్ హీరో దర్శన్ ప్రస్తుతం పరప్పన అగ్రహార సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అయితే, చేతిలో సిగరెట్టు, కాఫీ కప్పుతో దర్శన్ ఫొటో ఒకటి బయటికి వచ్చింది. జైల్లో దర్శన్ ఇతర రిమాండ్ ఖైదీలతో (వారిలో ఒకరు దర్శన్ మేనేజర్) సరదాగా గడుపుతున్న వైనం ఆ ఫొటోలో చూడొచ్చు. ఈ ఫొటో కాసేపట్లోనే వైరల్ అయింది. దాంతో, జైల్లో దర్శన్ కు రాజభోగాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. జైలు అధికారులు అతడికి విలాసవంతమైన సౌకర్యాలు కల్పిస్తున్నారన్న వాదనలు బయల్దేరాయి. నటి పవిత్ర గౌడతో దర్శన్ సహజీవనం చేస్తున్న నేపథ్యంలో... దర్శన్ కాపురంలో నిప్పులు పోయొద్దంటూ దర్శన్ అభిమాని రేణుకాస్వామి నటి పవిత్రగౌడకు మెసేజ్ పంపించాడు. పవిత్రగౌడకు అసభ్య సందేశాలు పంపాడంటూ రేణుకాస్వామిని కిడ్నాప్ చేసి, అత్యంత పైశాచికంగా హత్య చేశారు. ఈ ఘటనలో దర్శన్, పవిత్రగౌడతో పాటు పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కోర్టు దర్శన్, పవిత్ర గౌడ, మరో 15 మందికి ఆగస్టు 28 వరకు జ్యుడిషియల్ కస్టడీని పొడిగించింది.కాగా, పరప్పన అగ్రహార జైల్లో దర్శన్ కు ప్రత్యేక బ్యారక్ ను కేటాయించినట్టు తెలుస్తోంది. అంతేకాదు, జైల్లో అతడు స్వేచ్ఛగా సంచరించే అవకాశం కల్పించినట్టు జైలు అధికారులపై ఆరోపణలు వచ్చాయి.

# హెజ్బొల్లా టార్గెట్ గా లెబనాన్ పై రాకెట్ల వర్షం కురిపించిన ఇజ్రాయెల్



లెబనాన్ పై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుపడింది. వంద ఫైటర్ జెట్లతో రాకెట్ల వర్షం కురిపించింది. లెబనాన్ లోని హెజ్బొల్లా రాకెట్ లాంఛర్ బారెల్స్ ను ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు లెబనాన్ మీడియా వెల్లడించింది. ప్రతీకారంగా ఇజ్రాయెల్ పైకి 320 క్షిపణులను ప్రయోగించినట్లు హెజ్బొల్లా ప్రకటించింది. అయితే, ఈ క్షిపణులను తాము మధ్యలోనే కూల్చేశామని ఇజ్రాయెల్ వివరణ ఇచ్చింది. దీనిపై ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ.. తమపై దాడి చేస్తే రెట్టింపు స్థాయిలో ప్రతిదాడి చేస్తామని హెచ్చరిస్తూ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కాగా, హెజ్బొల్లా దాడుల నేపథ్యంలో దేశంలో 48 గంటల ఎమర్జెన్సీ ప్రకటించినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి గాలంట్ ప్రకటించారు. మరోవైపు, కైరోలో బంధీల విడుదలకు సంబంధించి నిఘా సంస్థల ప్రతినిధులు మొసాద్, షిన్ బెట్ చీఫ్ లు చర్చలకు వెళ్లారు.

**ఫాద్ షుక్రు హత్యకు ప్రతీకారం..**

తమ నేత ఫాద్ షుక్రు హత్యకు ప్రతీకారంగా తొలివిడత దాడిని మొదలుపెట్టినట్లు హెజ్బొల్లా ప్రకటించింది. ఇజ్రాయెల్ లోని 11 స్థావరాలను లక్ష్యంగా చేసుకొని 320 కత్యూషా రాకెట్లను ప్రయోగించినట్లు వివరించింది. కాగా, సైనిక శిక్షణ, ఆయుధ సరఫరా విషయంలో హెజ్బొల్లాకు ఇరాన్ పూర్తి సహకారం అందిస్తున్నట్లు సమాచారం. సిరియా పాలకులు కూడా హెజ్బొల్లాకు అండగా ఉన్నట్లు అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. 2022 లో జరిగిన లెబనాన్ పార్లమెంట్ ఎన్నికల్లో హెజ్బొల్లా సంస్థ 13 సీట్లు గెలుచుకుంది. అయితే, హెజ్బొల్లాను అమెరికా ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.

# వరల్డ్ గిన్నిస్ రికార్డుకు ఎక్కిన పేక మేడ పేకాలతో 7 మీటర్ల ఎత్తైన టవర్



గాల్లో పేక మేడలు కట్టలేము.. కానీ, భూమి పైన కట్టగలము కదా.. అమెరికన్ ఆర్కిటెక్ట్ మరియు ప్రఖ్యాత కార్డ్-స్టాకింగ్ ఆర్టిస్ట్ బ్రయాన్ బెర్గ్ ప్లేయింగ్ కార్డ్స్(పేకలు)తో ఎత్తైన ఇల్లు నిర్మించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను నెలకొల్పారు. బెర్గ్ కేవలం 8 గంటల్లోనే పేకాలతో 54 లెవల్ల ఇంటిని నిర్మించాడు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారిక హ్యాండిల్ బెర్గ్ రికార్డ్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. గమ్ లేదా మెటల్ లేకుండా అతను ఈ బిల్డింగ్ నిర్మించాడు. ఈ ఫీట్ చేయడానికి అతను గాలి ప్రభావం లేని చోటును ఎంచుకున్నాడు. 8గంటల్లో బెర్గ్ స్నాక్స్, వాటర్ తీసుకోవడానికి కొంత సమయాన్ని తీసుకున్నాడు.. దాదాపు 8 గంటల్లో దాదాపు 6, 7 గంటలు నాన్ స్టాప్ ఇంటి నిర్మాణానికే కష్టపడ్డాడు. ఇతను 7.86 మీటర్లు (25 అడుగుల 9 అంగుళాల) ఎత్తైన పేక మేడను కట్టి గిన్నిస్ రికార్డ్ లోకి ఎక్కాడు.

బెర్గ్ గతంలో 10.39 మీటర్ల ఎత్తు, 2.88 మీటర్ల ఎత్తు, 3.54 మీటర్ల ఎత్తున్న నిర్మాణాలు కూడా చేశాడు. అంతేకాదు.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్లేయింగ్ కార్డ్ నిర్మాణాన్ని కూడా సృష్టించాడు. అయితే ఈ రికార్డును 2023లో భారతదేశానికి చెందిన అర్నవ్ డాగా 12.21 మీటర్ల ఎత్తైన ఇంటిని నిర్మించి బద్దలు కొట్టాడు.

# ల్యాప్‌టాప్ ఆర్డర్ ఇచ్చిన కస్టమర్‌ను ఆశ్చర్యపరిచిన ఫ్లిప్‌కార్ట్

**కేవలం 13 నిమిషాల్లోనే ప్రొడక్ట్ డెలివరీ చేసిన ఈ-కామర్స్ దిగ్గజం**

**బెంగళూరు కస్టమర్‌కు ఆశ్చర్యపోయే అనుభూతి**

**ప్రత్యర్థి కంపెనీలకు పోటీగా త్వరగా డెలివరీలు అందించేందుకు ఇటీవలే 'ఫ్లిప్‌కార్ట్ మినిట్స్' ప్రారంభం**



ఆన్‌లైన్‌లో ల్యాప్‌టాప్ ఆర్డర్ ఇచ్చిన ఓ కస్టమర్‌ను ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఆశ్చర్యపరిచింది. మెరుపు వేగంతో ల్యాప్ టాప్ అందించి అబ్బురపరిచింది. ఆర్డర్ చేసిన 13 నిమిషాల్లోనే డెలివరీని అందించింది. బెంగళూరు నగరానికి చెందిన ఓ కస్టమర్‌కు రికార్డు కనిష్ఠ సమయంలో ఈ ఉత్పత్తిని అందించింది. వీలైనంత త్వరగా ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా ఇటీవల ఫ్లిప్‌కార్ట్ ప్రారంభించిన 'ఫ్లిప్‌కార్ట్ మినిట్స్' ద్వారా ఈ స్పీడ్ డెలివరీ సాధ్యమైంది.
ఆర్డర్ ఇచ్చిన 13 నిమిషాల్లోనే డెలివరీని అందుకున్న వినియోగదారుడు సన్నీ గుప్తా 'ఎక్స్' వేదికగా ఈ విషయాన్ని పంచుకున్నాడు. "ఇప్పుడే ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌పై ల్యాప్‌టాప్ ఆర్డర్ చేశాను. 7 నిమిషాల్లో డెలివరీ కోసం ఆర్డర్ చేశాను. అయితే ట్రాకింగ్ పేజీలో డెలివరీ కొద్దిగా ఆలస్యం అవుతుందని చూపించింది. డెలివరీకి 12 నిమిషాల సమయం పడుతుందని అప్‌డేట్ ఇచ్చింది. చెల్లింపు సమయం నుంచి దానిని స్వీకరించడానికి సరిగ్గా 13 నిమిషాల సమయం పట్టింది" అని గుప్తా పేర్కొన్నాడు. ఈ మేరకు ఆగస్టు 22న అతడు పెట్టిన ఎక్స్ పోస్టు వైరల్‌గా మారింది."ఏసర్ ప్రిడేటర్ ల్యాప్‌టాప్ కోసం ఆన్‌లైన్ లో ఆర్డర్ చేశాను. సాధారణంగా దీని రేటు రూ.95,000 నుంచి రూ.2.5 లక్షల మధ్య ఉంటుంది. కొన్ని నెలలుగా ల్యాప్‌టాప్ కొనాలని చూస్తున్నాను. ఇవాళ నేను నా షార్ట్‌లిస్ట్‌ను పరిశీలిస్తుండగా 15 నిమిషాల్లో ల్యాప్‌టాప్ పొందే అవకాశం కనిపించింది" అని గుప్తా వివరించాడు. కాగా గుప్తా ట్వీట్ కు భారీ స్పందన వస్తోంది. ఇది కొత్త భారతదేశం అని ఒక నెటిజన్ కామెంట్ చేశారు. మరో వ్యక్తి స్పందిస్తూ.. 7 నిమిషాల్లోనే ల్యాప్‌టాప్ డెలివరీ అవ్వాలని ఎవరూ కోరుకోరు... కానీ భారతీయ ఈ-కామర్స్ రంగం వృద్ధి చెందుతుండడం సంతోషం కలిగిస్తోందని వ్యాఖ్యానించాడు.
కాగా బెంగళూరు నగరంలో బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వంటి ఈ-కామర్స్ సంస్థలు ఇప్పటికే వేగంగా డెలివరీలు చేస్తున్నాయి. దీంతో ప్రత్యర్థులతో పోటీ పడేందుకు ఫ్లిప్‌కార్ట్ ఇటీవలే కొన్ని బెంగళూరు పరిసరాల్లో 'ఫ్లిప్‌కార్ట్ మినిట్స్' సర్వీసును ప్రారంభించింది.

# జమ్మూ కాశ్మీర్‌లో ఈ అసెంబ్లీ ఎన్నికలు చాలా కీలకం.. ఎందుకంటే?




జమ్మూ కాశ్మీర్ స్పెషల్ స్టేటస్(ఆర్టికల్ 370) రద్దు చేసిన తర్వాత అక్కడ ఎన్నికలు నిర్వహించడం ఇదే మొదటి సారి. అందుకే ఈ ఎన్నికలు ఇండియా, పాక్ బార్డర్ అయిన %జీడఖ% లో చాలా కీలకం. దేశ భద్రత దృష్యా ఆ ప్రాంతం చాలా సున్నితమైంది. గత రెండుమూడు నెలలుగా తరుచూ అక్కడ ఉగ్రదాడులు జరుతున్నాయి. ఇదే సమయంలో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్ ను ఆదివారం ప్రకటించింది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో %ూాూ% అభ్యర్థులను ఖరారు చేసింది. పుల్వామా, రాజ్‌పురా, దేవ్‌సర్, డోరు, దొడ, దొడ వెస్ట్, బనీహాల్ స్థానాల్లో బరిలో దిగుతున్న నాయకులు పేర్లను ఆప్ ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్‌లో 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1 తేదీల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండగా, అక్టోబర్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.
మెహబూబా ముఫ్తీ నేతృత్వంలో ఉన్న %ూణూ,-దీజూ% సంకీర్ణ ప్రభుత్వం నుంచి బిజెపి తప్పుకుంది. దీంతో 2018 జూన్ లో జమ్ముకాశ్మీర్ లో అసెంబ్లీ రద్దు చేసి గవర్నర్ పాలన విధించారు అప్పటి ఆ రాష్ట్ర గవర్నర్ సత్యపాల్ మాలిక్. 2019 ఆగస్ట్ 5న ఆ రాష్ట్రానికి ప్రత్యేక హెూదాను వర్తింపజేసే ఆర్టికల్ 370ని రద్దు చేసింది ఇండియన్ గవర్నమెంట్. తర్వాత కేంద్ర ప్రభుత్వం జమ్మూకాశ్మీర్ ను జమ్మూ, లద్దాక్ రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించించి.

# కెప్టెన్‌గా ఫాతిమా.. పాక్ ప్రపంచకప్ జట్టు ప్రకటన



ఈ ఏడాది అక్టోబర్ 3 నుంచి మహిళల టీ20 ప్రపంచకప్ టోర్నీ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నెలరోజులు ముందుగానే తమ జట్టును ప్రకటించింది. ఆల్‌రౌండర్ ఫాతిమా సనా నాయకత్వంలో 15 మంది సభ్యులతో కూడిన పటిష్టమైన జట్టును మెగా టోర్నీకి ఎంపిక చేసింది.

**నిదా దార్‌పై వేటు**

ప్రస్తుత పాక్ మహిళా జట్టు కెప్టెన్‌గా నిదా దార్ సేవలందిస్తోంది. ఆల్‌రౌండరైన నిదా ఆఫ్ స్పిన్నర్.. బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లోనూ జట్టులో కీలకం. అలాంటి ఈమెను తప్పించడం వెనుక పీసీబీ వ్యూహమేంటో అంతుపట్టడం లేదు. బహుశా పొట్టి ఫార్మాట్‌లో జట్టును విజయపథంలో నడిపించకపోవటమే ఆమెపై వేటుకు కారణమై ఉండొచ్చు. నిదా దార్ నాయకత్వంలో పాక్ జట్టు 24 టీ20లు ఆడగా.. కేవలం తొమ్మిదింట మాత్రమే విజయం సాధించింది. ఈ గణాంకాలే ఆమెను కెప్టెన్సీకి దూరం చేశాయి.

టీ20 ప్రపంచ కప్ 2024కు పాకిస్థాన్ జట్టు: ఫాతిమా సనా (కెప్టెన్), అలియా రియాజ్, దయానా బేగ్, గుల్ ఫిరోజా, ఇరామ్ జావేద్, మునీబా అలీ (వికెట్ కీపర్), నష్రా సంధు, నిదా దార్, ఒమైమా సోహైల్, సదాఫ్ షమాస్, సాదియా ఇక్బాల్, సిద్రా అమీన్, సయ్యదా అరూబ్ షా, తస్మియా రుబాబ్, తుబా హసన్.

# వారసుడు వస్తున్నాడు.. భారీ షాట్లతో అలరిస్తున్న భారత బౌలర్ తనయుడు


ఒక్క రైతు మినహా డాక్టర్ కొడుకు డాక్టర్.. ఇంజనీర్ కొడుకు ఇంజనీర్.. రాజకీయ నాయకుడి కొడుకు రాజకీయం బాట పట్టిస్తున్న రోజులివి. ఇటువంటి భారత సమాజంలో ఓ క్రికెటర్ తన కుమారుడిని క్రికెటర్ చేయకుండా ఉంటారా..! అందుకే ఓ భారత క్రికెటర్ తన తనయుడికి క్రికెట్ పాఠాలు నేర్పున్నాడు. ఎందరో దిగ్గజ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన తన బౌలింగ్‌లోనే.. కుమారుడికి బంతిని ఎలా ఎదుర్కోవాలో మెళుకువలు నేర్పుతున్నాడు.

**నిఖార్సైన స్వింగ్ బౌలర్**

బ్యాట్ చేత పట్టి బంతితో కుస్తీ పడుతున్న ఆ బుడతడు భారత పేసర్ ప్రవీణ్ కుమార్ తనయుడు. పేరు.. అర్వీ.. వయసు ఏడేళ్లు. బహుశా ఈ భారత పేసర్ పేరు తెలియని అభిమాని ఉండకపోవచ్చు. 2000 దశకంలో భారత జట్టులో అత్యుత్తమ పేసర్ ప్రవీణ్ కుమార్. బంతిని ఇరు వైపులా స్వింగ్ చేస్తూ బ్యాటర్లకు చుక్కలు చూపించేవాడు. ఖచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌లో బంతులేస్తూ బ్యాటర్లను పరుగులు చేయకుండా ఇబ్బంది పెట్టేవాడు. అతడి స్వింగ్ దెబ్బకు బంతి ఎటు పడి ఎటు వస్తుందో అర్థం కాక దిగ్గజ బ్యాటర్లు తలలు పట్టుకునేవారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, పాకిస్థాన్.. ఇలా అగ్రశ్రేణి జట్ల అన్నింటిపై ప్రవీణ్ కుమార్ అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. కాకపోతే తనయుడు తండ్రికి భిన్నంగా బ్యాట్ చేత పట్టాడు. తండ్రి బంతులేస్తుంటే బ్యాట్?తో సాధన చేస్తున్నాడు.

**పాక్‌పై అరంగ్రేటం**

ప్రవీణ్ కుమార్ 2007లో భారత జట్టు తరుపున అంతర్జాతీయ అరంగ్రేటం చేశాడు. జైపూర్ వేదికగా




పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో వికెట్ల ఖాతాలో తెరవలేకపోయినా.. తరువాత రోజుల్లో తన సత్తా ఏంటో చూపెట్టాడు. టీమిండియా తరఫున 6 టెస్టులు, 68 వన్డేలు, 10 టీ20లు ఆడాడు. ఈ మూడు ఫార్మాట్లలో కలిపి 112 వికెట్లు పడగొట్టాడు.

# పాకిస్థాన్‌పై గర్జించిన బంగ్లా.. టెస్ట్ క్రికెట్ చరిత్రలో నయా రికార్డ్



టెస్ట్ క్రికెట్ చరిత్రలో పసికూన బంగ్లాదేశ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. టెస్ట్ క్రికెట్ హిస్టరీలోనే తొలిసారి పాకిస్థాన్?పై బంగ్లాదేశ్ విజయం సాధించింది. 10 వికెట్ల తేడాతో వాళ్ల సొంత గడ్డపైనే పాకిస్థాన్?ను చిత్తు చేసి చారిత్రాత్మక గెలుపు కైవసం చేసుకుంది. కాగా, పాకిస్థాన్, బంగ్లా మధ్య రెండు టెస్ట్ మ్యాచుల సిరీస్ జరుగుతోంది. రావల్పిండి స్టేడియంలో జరిగిన తొలి టెస్ట్? ఫస్ట్ ఇన్సింగ్స్?లో 448 పరుగులు చేసి పాక్ ఇన్సింగ్ డిక్లేర్ చేయగా.. బంగ్లాదేశ్ 565 పరుగులు చేసి 117 పరుగుల లీడ్ సాధించింది.

ఫస్ట్ ఇన్నింగ్స్?లో అద్భుతంగా ఆడిన పాక్ బ్యాటర్లు సెకండ్ ఇన్నింగ్స్?లో చేతులెత్తేశారు. కేవలం 146 పరుగులకే ఆలౌట్ అయ్యారు. దీంతో 30 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లా ఒక్క వికెట్ నష్టపోకుండా టార్గెట్ ఛేజ్ చేసింది. తద్వారా టెస్ట్ క్రికెట్ హిస్టరీలో పాక్ పై బంగ్లా తొలి విజయాన్ని నమోదు చేసింది. అంతేకాకుండా పాకిస్థాన్ గడ్డపై 10 వికెట్లతో తేడాతో టెస్ట్ మ్యాచ్ గెలిచిన జట్టుగా బంగ్లా మరో రికార్డ్ క్రియేట్ చేసింది. ఇప్పటి వరకు పాక్, బంగ్లా 13 టెస్టుల్లో తలపడగా.. 12 మ్యాచుల్లో పాక్ విజయం సాధించగా.. ఒక మ్యాచ్ డ్రా అయ్యింది. ఇక బంగ్లాదేశ్ విజయంలో కీలక పాత్ర పోషించిన స్టార్ బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్?గా ఎంపికయ్యాడు. ఫస్ట్ ఇన్నింగ్స్?లో 191 పరుగులు చేసి తృటిలో డబుల్ సెంచరీ మిస్ చేసుకున్నాడు రహీమ్. తాజా విజయంతో బంగ్లా సిరీస్?లో 1-0 తేడాతో లీడ్?లో ఉంది.

# మోక్షజ్ఞ కోసం జాన్వీ కపూర్ ని ట్రై చేస్తున్నారా?



చీరలో కృతి శెట్టి యొక్క అందమైన క్లిక్‌లు



నందమూరి వారసుడు మోక్షజ్ఞ ఎంట్రీకి రంగం సిద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. జైహనుమాన్%-% తో పాన్ ఇండియాలో సంచలనం సృష్టించిన ప్రశాంత్ వర్మకి...మోక్ష బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే విషయాన్ని ప్రశాంత్ వర్మ రివీల్ చేసాడు. నందమూరి ఫ్యామిలీ నుంచి సెప్టెంబర్ మొదటి వారంలో విషయం అధికారికంగా వెల్లడయ్యే అవకాశం ఉంది. మోక్షజ్ఞ ఇప్పటికే యాక్టింగ్ లో శిక్షణ పూర్తి చేసాడు. లుక్ లో సైతం మార్పులు తీసుకొస్తున్నాడు. ఇప్పటికే మోక్షజ్ఞ ఎంట్రీ ఆలస్యమైన నేపథ్యంలో బాలయ్య ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా మొదలుపెట్టాలని చూస్తున్నారు. ఏపీలో అధికారంలో ఉన్నది టీడీపీ ప్రభుత్వం కావడంతో ఇదే సరైన సమయంగానూ పార్టీ కేడర్ కూడా భావిస్తోంది. అయితే ఇందులో మోక్షజ్ఞకు జోడీ కోసం హీరోయిన్ కోసం జల్లెపడుతు న్నారు. నందమూరి వారసుడి సరసన హీరోయిన్ అంటే? ఓ బ్రాండ్ ఉండాలి.

ఓ రేంజ్ ఉండాలి. అలాంటి నాయిక కోసమే బాలయ్య వెతుకుతున్నారు. హీరోయిన్ ఛాన్స్ మాత్రం బాలయ్యే తీసుకున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి బాలయ్య ఇప్పటికే కొంత మంది భామల ఫోటోలు కూడా పరిశీలించారుట. వాటిలో ఏవీ బాలయ్యకు నచ్చకపోవడంతో శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ అయితే ఎలా ఉంటుందని తట్టిందట. వెంటనే దర్శకుడిని పిలిచి జాన్వీ పేరు సూచించారుట. దీంతో ప్రశాంత్ వర్మ అండ్ కోసం జాన్వీ కపూర్ కోసం ట్రై చేస్తున్నట్లు సమాచారం. సెట్ అయితే కాంబినేషన్ బాగుంటుంది. మోక్షజ్ఞ వయసు రీత్యా కూడా సెట్ అవుతుంది. మోక్షజ్ఞ ఏజ్ 29 కాగా, జాన్వీకి 27 సంవత్సరాలు. మరి జాన్వీ ఒప్పుకుంటుందా? లేదా? అన్నది చూడాలి. జాన్వీ ఇప్పటికే ఎన్టీఆర్, రామ్ చరణ్ అంటూ సీనియర్ స్టార్ హీరోలతో పని చేస్తోంది. మోక్షజ్ఞ కి ఇదే లాంచింగ్ మూవీ కాబట్టి అంగీకరిస్తుందా? లేదా? అన్నది చూడాలి.



శ్రీలీల అద్భుతమైన పోజులు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com